జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం, 23, సెప్టెంబర్ 2024 2 పేజీలు

## సైన్సే మానవాళి అభివృద్ధికి మూలాధారం




2లో..

# ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : తెలంగాణలో అతిపెద్ద ప్రాచీన యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీని ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు సంపాధకులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల కింద మంత్రిమండలి సమావేశంలో తీర్మానించిన అంశాలలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నామని కానీ తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చే పొట్టిశ్రీరాములు పేరు మార్పును రాష్ట్ర చేయాలనీ ప్రభుత్వం పునరాలోచన సూచించారు.

2లో..

**నిజామాబాద్ ను ఇందూరుగా మార్చాలి నిజామాబాధ్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు అవసరం

2లో..

ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో : వినాయక్ నగర్ లోని బసవగా ర్డెన్ లో తైక్వాండో క్రీడాకారులు 80 మంది తమ ప్రతిభను ప్రదర్శించి బెల్టులు సాధించారు. టైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బసవ లక్ష్మీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 80 మంది క్రీడాకారులు తన ప్రతిభను చూపి బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా డా. ప్రతిమా రాజ్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు టైక్వాండో లాంటి క్రీడా చాలా ఉపయోగమన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్**



